నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 14 నవంబర్ 2023 : పేజీలు 9

## పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### -శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు టీడీపీ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డిపై పెట్టిన హత్యాయత్నం కేసుపై నిష్పక్షపాత విచారణ చేయాలనీ కడప పోలీస్ ఉన్నతాధికారులకు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేసారు.ప్రవీణ్‌కు సంఘటనకు సంబంధం లేకున్నా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి స్థానిక పోలీసులపైనే వత్తిడితెచ్చి కేసు పెట్టించారన్నారు.నందం సుబ్బయ్య కేసులో లోపల ఉండాల్సిన ఎమ్మెల్యే బయట,బయట ఉండాల్సిన ప్రవీణ్‌ను జైలులో పెట్టారన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలవలెననే భయంతో,వేధిస్తే టీడీపీ శ్రేణులు భయపడతారని రాచమల్లు వూహించుకుంటున్నానడన్నారు.సంఘటనా స్థలంలో లేడని తెలిసినా,పోలీసులు కేసు పెట్టాలని అనుకోవడం తప్పన్నారు.జరిగిన సంఘటన ముందే కుట్ర పన్ని చేసిందా లేక అప్పటికప్పుడు జరిగిందా అనేది ప్రొద్దుటూరులో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. ప్రభుత్వ వేధింపులకు భయపడే ప్రశ్నయే లేదన్నారు.జరిగిన తప్పును సరిదిద్ది జిల్లా ఎస్పీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అయన డిమాండ్ చేసారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలో ఆదివారం సోమవారం దీపావళి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పట్టణ పరిధిలో దీపావళి పండుగ సంబంధించి మూడు రోజులపాటు సెలవులు రావడంతో పిల్లలు పెద్దలు అనే తారతమ్యం లేకుండా దీపావళి పండుగ వేడుకలను ఆనందోత్సాహల మధ్య టపాసుల మోతలు బాణసంచారుల శబ్దాలు మరియు మహిళలు లక్ష్మి దేవి పూజలను భక్తిశ్రద్ధలతో పూజించారు. దీపావళిని అత్యంత జాగ్రత్తలతో నిర్వహించుకోవాలన్న అధికారుల ఆదేశాల మేరకు ఆయా టపాసుల దుకాణాలవద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్ట గా అధికారులు సూచించినటువంటి ప్రమాణాలతో జాగ్రత్త పాటిస్తూ పిల్లలు పెద్దలు పండుగను నిర్వహించుకున్నారు.



# టమోటాకు పెరుగుతున్న గిరాకీ

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో టమోటా ఆధర్లు ఇదివరకు తక్కువ ఉండేవి అని కొద్దిరోజుల క్రితం కిలో టమోటా పది రూపాయలు నుంచి 20 రూపాయలు విక్రయించే వారని ప్రస్తుతం గ్రేడ్ వన్ టమోటా మార్కెట్లో రూ 30 నుంచి 40 రూపాయల వరకు ధర పలకడంతో ప్రస్తుతం పోటీ ధరలో ఉన్న ఉల్లి ధరను ఈ టమోటా చేదిస్తుందనీ కొనుగోలుదారులు భావిస్తున్నారు. టమోటాలు గత నాలుగు ఐదు రోజులగా కాస్త రెక్కలు రావడంతో టమోటా రైతులు కూడా కాస్త ఊరట చెందుతున్నారు అంతే కాకుండా గత రెండు నెలల క్రితం టమోటాకు మంచి ధరలు వస్తాయని సాగుచేసిన టమోటా రైతులు కూడా కాస్త ఆశాభావంతో లాభాలు వస్తాయని ఎదురుచూస్తున్నారు. కానీ టమోటా ధరలు మార్కెట్లో ప్రజలు కొనుగోలు చేసే సమయంలో ఎక్కువగా ఉన్నప్పటికీ టమోటా రైతులకు మాత్రం తోటల వద్ద 20 కేజీల డబ్బు రూ 200 నుంచి 300 రూపాయలు మాత్రమే ధర వేస్తున్నారని అదే టబ్బు మార్కెట్లో 600 నుంచి 800 వరకు ధర పలుకుతోందని టమోటా రైతులు వాపోతున్నారు. రాత్రింబవులు కష్టపడి ఎండి అనక వాన ఆనక రైతు పంట పండిస్తే ఖర్చుల నిమిత్తంకూడా ధరలు రావడంలేదని ఎక్కువగా దళారులు దోచుకు తింటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా మరికొన్ని రోజుల్లో టమోటాకు మరింత ధరలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రస్తుతం టమోటా ఎక్కడా కూడా నీరు లేక కొండ దెబ్బతిన్నడంతో సరుకు దిగుబడి రావడంలేదని మార్కెట్లో కొందరు వ్యాపారస్తులు చెబుతున్నారు. దీంతో టమోటా దిగుబడి



తక్కువగా ఉన్న దాని వల్ల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఈ టమోటా అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా రాయచోటి నియోజకవర్గం లో అదేవిధంగా మదనపల్లి పీలేరు రాజంపేట రైల్వే కోడూరు తది తర ప్రాంతాల్లో ఎక్కువగా సాగు చేసినట్లు ఆ ప్రాంత రైతుల నుంచి తెలుస్తోంది అంట ఒకేసారిగా చేతికి వచ్చినట్లయితే సాగుచేసిన రైతులకు మంచి లాభాలే అర్జిస్తారని కొందరు ప్రముఖ వ్యాపారస్తులు చెబుతున్నారు.

# విషాదం మిగిల్చిన విహారయాత్ర..

- ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ పై బైక్ ప్రమాదం..
- ప్రమాదంలో యువకుడు  మృతి మరొకరికి తీవ్ర గాయాలు..
- చనిపోయిన యువకుడు మదనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కొడవలి శివప్రసాద్ కొడుకు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**స్నేహితులతో చేపట్టిన విహారయాత్ర విషాదాన్ని మిగిల్చింది. అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గం, బి కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ పై విహారయాత్రలో భాగంగా ద్విచక్ర వాహనాల్లో హార్స్లీ హిల్స్ కు వెళ్లిన ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఘటన సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రున్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా బైకు ప్రమాదంలో చనిపోయిన యువకుడు మదనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కొడవలి శివప్రసాద్ చిన్న కొడుకు కావడంతో పలువురు ఆందోళన చెందారు. హార్సిలీ హిల్స్ విహారయాత్ర విషాదం మిగిల్చడంతో మదనపల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. హార్సిలీ హిల్స్  పై జరిగిన బైక్ ప్రమాదంలో మదనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కొడవలి శివప్రసాద్ చిన్న కుమారుడు చనిపోయాడన్న వార్త తెలియగానే ఆసుపత్రికి వందలాదిమంది చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. కొడవలని పరామర్శించడానికి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దేశ తిప్పారెడ్డి, దోమ్మలపాటి రమేష్, షాజహాన్ భాష, మాజీ ఎమ్మెల్సీ నరేష్ లు ఆస్పత్రికి చేరుకొని మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, అతని భార్య వాని ని ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఈస్ట్ కొత్తపేటలో ఉంటున్న కొడవలి శివప్రసాద్

మిగతా 2లో

## గత ప్రభుత్వ పాలకులు రైతాంగ సమస్యలు మరిచారు

### -ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** రైతాంగ సమస్యలను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిం చాయని శాసన సభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని కాకిేణి పల్లె వద్ద మైలవరం నుండి వచ్చే  కాలువ గత ప్రభుత్వాలు 18 సంవత్సరముల నుండి పూడిక తీయకపోవడం వల్ల 8 గ్రామాల రైతులకు దాదాపు 5 వేల 300 ఎకరాల పొలాలకు నీరు అందడం లేదనే విషయం తెలుసుకుని జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడి ఈరోజు పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పూర్తిగా రైతాంగ సమస్యలను పరిష్కరించలేదని, వైసీపీ అధికారంలోకి వచ్చాక వారి అన్ని సమస్యలను పరిష్కరించి రైతును రాజు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుడుకుటుంబ సభ్యులను పరామర్శ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం నూనెవారి పల్లెలో రక్షణ గోడలేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ షాక్‌కొట్టి ప్రమాద వశాత్తు పారిశుధ్య కార్మికుడు శ్రీనివాసులు తగిలి దుర్మరణం చెందాడు.ఆసుపత్రిలో జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి,మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పారిశుధ్య కార్మికులు మృత దేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించారు.దహనం ఖర్చులకు నగదు అందజేశారు. విద్యుత్ ప్రమాదం దృష్ట్యా పరిహారం ప్రభుత్వం నుంచి అందజేస్తామని వారు హామీ ఇచ్చారు.బాధిత కుటుంబాన్నీ అన్నీ విధాలా ఆదుకుంటామని తెలిపారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిట్వేల్ రవి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్స్ లకు రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదం జరిగిందని, పట్టణంలోఅనేక ప్రాంతంలో ఇదే సమస్య ఉందని దీన్ని పరిష్కరించాలను కోరారు.ఇంకా మునిసిపల్ పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతి చెందిన పలువురు టిడిపి నేతలకు నివాళులర్పించిన బత్యాల



రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : సోమవారం రాజంపేట పట్టణం స్వీపర్స్ కాలనీ నివాసి "చేవూరు శ్రీనివాసులు" పారిశుధ్యం చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో , రాజంపేట పట్టణంలోని ఈడిగపాలెంలో నివాసి టిడిపి నేత "షేక్ ఫక్రుద్దీన్" గారు ఆకస్మికంగా మరియు రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం ఎస్.రాజంపేట హరిజనవాడ గ్రామనివాసి టిడిపి వీరాభిమాని "నాగాలారపు బాలసుబ్బయ్య" యాక్సిడెంట్లో ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి పార్థివ దేహాలకి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధురాలి అంత్యక్రియలు

**కమలాపురం మేజర్ న్యూస్:** స్థానిక ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామంలోనీ ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ శరణాలయం నందు డోన్ పట్టణం కి చెందిన హరిజన లక్ష్మి దేవి (70 )సం।।ఎ అనే వృద్ధురాలు అనారోగ్యంతో ఆశ్రమంలో సోమవారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ శరణాలయం చైర్మన్ నాగేంద్ర చరవాణిలో అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్. విజయ బాబుకు తెలియజేయగా కమలాపురం అభి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

## రాజంపేట మున్సిపాలిటీ 26వ వార్డులో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు "భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు ప్రాజావేదిక" కార్యక్రమాల్ని సోమవారం నాడు రాజంపేట పట్టణంలోని 26వ వార్డు బూత్ నెంబర్-139లో పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, బూత్ కన్వీనర్ యస్ కే కరీమ్, మున్సిపల్ కౌన్సిలర్ మిరియాల చెంగమ్మ నిర్వహించిగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొని రాజంపేట పట్టణం మన్నూరు 26వ వార్డులో ప్రజలకు, మహిళలకు తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం, వారి కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన పత్రాన్ని అందజేసి వివరించారు.లిలిఅన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయంలి తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు మహాశక్తి పథకం కింద 18 ఏళ్లు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము.ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్. పూర్ టు రిచ్ ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులను చేస్తాం అంటూ ప్రజలకు వివరించారు. అలాగే 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఒక ప్రణాళిక ప్రకారం రాజంపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ పై ప్రతి ఇంటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చే పై పథకాలన్నీ అర్హులైన వారు ఆ రిజిస్ట్రేషన్ కార్డు ద్వారా పొందవచ్చని తెలిపారు. బత్యాల రాజంపేట పట్టణం 26వ వార్డులో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించి టిడిపి కుటుంబ సభ్యులకి వసతి గ్యారెంటీ కార్యక్రమం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించి ప్రజల వద్దకు వెళ్లి అవగాహన అవగాహన కల్పించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణంలోని టిడిపి నేతలు మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మన్నూరు పీరు సాహెబ్, తెలుగు యువత అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అనమలగుండం విజయ్ కుమార్, బూత్ కన్వీనర్లు చేరి బాలాజీ, మల్లెం నరేష్, శింగనమల నాగార్జున ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.



## విషాదం మిగిల్చిన విహారయాత్ర..



**(మొదటి పేజీ తరువాయి)**కుమారుడు కొడవలి నవజీవన్ (17) ఇంటర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన తన స్నేహితుడైన దీపేష్ మరో ముగ్గురు స్నేహితులతో కలసి సోమవారం ఉదయం ప్రముఖ పర్యాటక కేంద్రమైన బి కొత్తకోట మండలంలోని హార్సిలీ హిల్స్ కు ద్విచక్ర వాహనాల్లో విహారయాత్ర కోసం వెళ్లారు. బైకు కొండపైకి వెళ్ళగానే గంగోత్రి వద్ద మిట్టపై నుంచి దౌనుకు బైకు నడిపే క్రమంలో నవదీపు బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. నవజీవన్ బైకులో వెనుక కూర్చుని ఉన్న దీపేష్ గాయపడ్డాడు. సమాచారం అందుకున్న వీరి స్నేహితులు మరో బైక్ లో ఉన్న ఇద్దరు అక్కడికి చేరుకుని బి కొత్తకోట 108కు సమాచారం అందించారు వెంటనే 108సిబ్బంది రాజు తదితరులు క్షతగాత్రులను చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించాలనుకునే లోపే నవజీవన్ చనిపోయాడని నిర్ధారించి, గాయపడ్డ దీపేస్ ను స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటన సమాచారం అందుకున్న బి.కొత్తకోట ఎస్సై రామ్మోహన్ ఘటన స్థలాన్ని పరిశీలించి అక్కడి నుంచి మదనపల్లికి చేరుకుని జిల్లా ఆస్పత్రిలోని మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నవజీవన్ మరణ వార్త తెలియగానే జిల్లా ఆసుపత్రికి చేరుకున్న మృతుని తండ్రి మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ అతని భార్య ధనలక్ష్మి పెద్ద ఎత్తున మృతుని స్నేహితులు బంధువులు చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

## కనుల పండువగా అయ్యప్ప రథోత్సవం



**ములకలచెరువు ,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి రథోత్సవం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవను ఆలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ మరియు వీధులలో ఊరేగింపుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భజన, కీర్తనల మధ్య స్వామి వారి రథోత్సవం కొనసాగింది. ఈ సందర్భంగా మాలధారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయంలో 18మెట్ల పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ములకలచెరువు మండలంలోనిఅయ్యప్ప స్వాములు,సమీప గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అట్లూరు హైస్కూల్ విద్యార్థులు



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వివిధ జిల్లాజట్ల కు స్థానిక అట్లూర్ జిల్లాపరిషత్ హై స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. గుంటూరు లో జరిగే రాష్ట్రస్థాయి మాల్కూబ్ అన్డర్ 14 జట్టు కు వేణుగోపాల్,17 జట్టు కు హరిచరన్ అలాగే బాలికల అండర్ 17 జట్టుకు స్వాతి లక్ష్మి, ఈనెల 19న నంద్యాల లో జరిగే బేస్ బాల్ అండర్-14జట్టు కు కృష్ణ హేమంత్, నెట్బాల్ అండర్ 14 జట్టు కు జస్వంత్ లు ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి యీ ఎంపికల పట్ల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్ యాదవ్ ఉపాధ్యాయబ్రుందము విద్యాధర్,వెంకటసుబ్బయ్య, శ్రీదేవి,అయ్యావారప్ప, వెంకటేష్,గౌరీశంకర్,చంద్రకళ,ఇందిరా,వెంకటలక్ష్మి,తులసి, బాబు మరియు విద్య కమిటీ సభ్యులు హర్షము వ్యక్తం చేశారు.

## టిడిపి, -జనసేన రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్తగా అతికారి దినేష్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీతో సమావేశాల నిర్వహణ, సంప్రదింపుల సమన్వయ కర్తగా రాజంపేట నియోజకవర్గానికి జనసేన పార్టీ తరుపున నియమితులైన మా రాజంపేట యువనాయకులు అతికారి దినేష్ కి రాజంపేట జనసైనికుల తరుపున హృదయపూర్వక శు భాకాంక్షలుతెలియ జేశారు.

## టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి అరెస్ట్

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి అరెస్ట్ చేసిన పోలీసులు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సోమవారం ప్రవీణ్ కుమార్ రెడ్డి ని తన స్వగృహంలో ఇంచార్జ్ డీఎస్పీ వంశీధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి తరలిస్తుండగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున అడ్డుకొని ప్రభుత్వానికి, ఎమ్మెల్యేపై, పోలీసులపై విమర్శలు చేశారు. ప్రవీణ్ రెడ్డి స్వయంగా పోలీస్ స్టేషన్ వరకు నాయకులు, కార్యకర్తలు నడుచుకుంటూ స్టేషన్ వద్దకు వెల్లారు. టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున మూడవ పట్టణ స్టేషన్ వద్ద వచ్చి చేరారు



## కార్తీక మాసోత్సవాలకు ముస్తాబైన శివాలయాలు

**చెన్నూరు మేజర్ న్యూస్ :**మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో మంగళవారం నుంచి కార్తీక మాస ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేసి శివాలయాలను విద్యుత్తు దీపాల అలంకరించారు. శివాలపల్లి గ్రామపం చాయతీ పరిధిలోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అలాగే మండలంలోని బలసింగన్నపల్లి గ్రామ పరిధిలోని లంకమల్ల అటవీ ప్రాంతంలోని కైలాసగిరి కోనలో వెలసిన సిద్దలింగేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు.దౌలతాపురం లంకమల్ల ప్రాంతంలో వెలసిన మల్లికార్జున స్వామి,ఉప్పరపల్లి శివాలయం,రామన్నపల్లి గ్రామంలో వెలసిన శివాలయం చెన్నూరులోని పెన్నానది ఒడ్డున వెలసిన శివాలయాల్లో చెన్నూరు బస్టాండ్ సమీపంలో ఉన్న శివాలయం,కొండపేట గ్రామంలో వెలిసిన శివాలయాల్లో ఆలయాల అన్నిటినీ విద్యుద్దీపాలతో అలంకరించారు.ఆలయాల ఆవరణంలో చలువ పందిళ్ళు వేశారు.భక్తుల కోసం ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం మండల పరిధిలోని పందిళ్ళపల్లి వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగినరోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మృతుల ప్రకాశం జిల్లాలోని పొన్నలూరు కు చెందిన బింగి మహేష్( 31), బింగి చిన్న మోహన్( 29) లుగా గుర్తించారు. కమలాపురం మండలంలోని నలింగాయపల్లెలో తాపీ మేస్త్రిగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వీరుతెల్లవారుజామున పెట్రోల్ బంక్ నుంచి ద్విచక్ర వాహనంపై పెట్రోల్ తీసుకొనివెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొంది. ఈ సంఘటనలో మహేష్ చిన్న మొహన్ అక్కడక్కడ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కమలాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు..

## అనాధ శవానికి అంతక్రియలు

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ సవాలకు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని చైర్మన్ మోర లక్ష్మణరావు అన్నారు సోమవారం జమ్మలమడుగు ,మోరగుడి దగ్గర,చలంగారి వీధిలొ,గుద్దేటి యానాది(78) అనే వృద్దుడు అనారోగ్యం చేత చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనేస్పందించి సాయంత్రం 04:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహిం చారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,భార్గవ్ సాయి (ట్రెజరర్),రాజశేఖర్,కె.సుమన్ బాబు, సుబహన్, సురేష్,శ్రీరామ్తదితరులకుధన్యవాదాలు తెలిపారు.మా శ్రీ అమ్మ శరణా లయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్ల నుసంప్రదించవలసిందిగా కోరుచున్నాము 90008798018297253484

## అనుంపల్లిలో శివాలయం ప్రారంభోత్సవం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రానికి 7 కిలోమీటర్ల దూరంలో అత్యంత ఆహ్లాదాకరమైన వాతావరణంలో వెలసిన కొత్త అనుంపల్లిలో ప్రజల అందరూ ఐక్యతగా ఏర్పడి ప్రతి ఒక్కరూ తమ భాగస్వామ్యంతో నిర్మించుకున్న దేవాలయం మంగళవారం నుండి శివాలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అనంపల్లి గ్రామ ప్రజలు తెలియజేశారు మంగళవారం ఉదయం నుండి గణపతి పూజతో ప్రారంభమయ్యే కార్యక్రమం సాయంత్రం అగ్ని ప్రతిష్ట దీక్షా హెూమం విష్ణు లలిత సహస్రనామ పారాయణాలు అలాగే బుధవారం ఉదయ ప్రాంతకాల పూజలు దీక్ష హెూమం తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం గ్రామోత్సవం అనేక రకాల కార్యక్రమాలతో కార్యక్రమం జరుగునని గ్రామ పెద్దలు తెలియజేశారు శివాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రకంగా సహాయం చేసిన మాట వాస్తవం కానీ మాదినేని సుబ్బారావు సుశీల దంపతులు గ్రామంలో శివాలయ నిర్మాణంలో వారి పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుందని తెలుస్తున్నది దాదాపు 30 లక్షల పైచిలుకు రూపాయలతో నిర్మితమైన ఈ దేవాలయం భక్తులను అత్యంత భక్తి కల్పించడంలో అతిశయోక్తిలేదు అలాగే 16వ తేదీ గురువారం గ్రామ దేవతల పూజలు క్షీరతర్పణం యంత్ర అభిషేకాలు స్వామివారి కళ్యాణం జరుగునని తెలియజేయడం జరిగింది ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం జరుగునని నిర్వాహకులు తెలియజేయడం జరిగింది

## రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** డిపోలో పాలు పోసి ఇంటికి వస్తున్న రైతు బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన తంబళ్లపల్లె మండలంలో సోమవారం ఉదయం జరిగింది. ఇందుకు సంబంధించి తంబళ్లపల్లి పోలీసులు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. తంబళ్లపల్లి మండలంలోని కోటకొండ పంచాయతీ, మండెంవారిపల్లికి చెందిన రైతు ఎన్.వెంకటరమణ(45) రోజూ మాదిరిగానే తన పాడి ఆవుల వద్ద పాలు సేకరించి తీసికెళ్లి కోటకొండలోని పాల డిపోలో పాలు పోసేందుకు బైకుపై వెళ్లాడు. డిపోలో పాలు పోసి తిరిగి ఇంటికి వచ్చేందుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమాధ్యలోని నాయునోరి బావి వద్ద రైతు వెంకటరమణ బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి, పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. కుటుంబీకులు వెంటనే అతన్ని మదనపల్లె జిల్లా ఆస్పత్రి నుంచి తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై తంబళ్లపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఘనంగా ముగిసిన దీపావళి వేడుకలు



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** ఓవైపు వర్షాలు లేక కరువు చాయలు పూర్తిస్థాయిలో కనిపిస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం దీపావళి పండుగను చిన్న చూపు చూడకుండా గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత ఘనంగానే నిర్వహించినట్టు ప్రజలు చెబుతున్నారు. కష్టాలు ఎన్నడూ ఉండేవని పండుగ ఏడాదిలో ఒకసారే వస్తుందని కాబట్టి ఇంటిల్లిపాయకి వచ్చిన బంధుమిత్రులతో కలిసి దీపావళి పండుగను అత్యంత వైభవంగా జిల్లా వ్యాప్తంగా చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా టపాసులు విక్రయ దారులు కూడా అధికంగానే టపాకులపై ధరలు వేసి ప్రజల నుంచి అధిక లాభాలు దండుకున్నట్టు పలువురు నుంచి ఆరోపణలు రానే వస్తున్నాయి. ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పటికీ తమకేం లే అన్న చందంగా సంబంధిత అధికారులు నిమ్మ గుండి పోయారని ఆలూరు విమర్శిస్తున్నారు. ధరలు ఎలా ఉన్నా పండుగకు మాత్రం టపాసులు కొనాల్సిందే కదా అని ప్రజలు ఏమాత్రం ఆలోచించకుండా వారు వేసిన ధరలనే నికరమైన ధరలని పండుగకి తీసుకురావడం జరిగిందని వారన్నారు. ఏది ఏమైనప్పటికీ పండుగ మాత్రం అత్యంత ఘనంగా నిర్వహించడం జిల్లా వ్యాప్తంగా దీపావళి పండుగ లో ఆనందోత్సవాలు కనిపించాయి.

## లారీ ఢీకొని బండ కార్మికుడు దుర్మరణం

– యజమాని మృతితో వీధిన పడిన భార్య పిల్లలు...



**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్** : కలకడ-గుర్రంకొండ మార్గంలోని కదిరాయచెరువు ఒడ్డిపల్లి వద్ద ఆదివారం బైకును లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒడ్డిపల్లికి చెందిన పూజారి రెడ్డెప్ప కొడుకు పి. సుబ్బరాజ (55) తీవ్రంగా గాయపడి కోమాలోకి చేరుకున్నాడు. కుటుంబీకులు గమనించి క్షగాత్రున్ని చికిత్స నిమిత్తం108 వాహనములో హుటా హుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ప్రథమచికిత్సలు అందించి అతని పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి తిరుపతికి వెళ్లాలని రుయాకు రెఫర్ చేశారు. మరికొంత సేపటికే సుబ్బరాజు ఆస్పత్రిలోనే మృతి చెందాడు. సుబ్బరాజ మృతితో సుబ్బ రాజ భార్య,తల్లిదండ్రులు ఆస్పత్రిలో గుండెలు బాదుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. ఇంటి యజమాని భృతితో ఆ కుటుంబం వీధిని పట్టట్టెంది. ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు కలకడ పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై తిప్పేస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేషనల్ హైవే బ్రిడ్జి ప్రజలకు సౌకర్యంగా ఉండేట్టుగా నిర్మించాలి

రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు మున్సిపల్ పరిధిలోని కడప రోడ్డు సాధికార దగ్గర ఆర్ అండ్ బి రోడ్డుపై నిర్మిస్తున్ నేషనల్ హైవే బ్రిడ్జిని ఇరుకు కంత్తగా కాకుండా ప్రజలకు సౌకర్యం గా ఉండేట్టుగా నిర్మించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు. ఈరోజు రైతు సంఘం సభ్యులతో పాటు ఇతర ప్రజా సంఘాల సభ్యులతో కలిసి రోడ్డును పరిశీలించిన తర్వాత రమణ మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్ నుండి కడప రోడ్డును ఊరి బయట కర్నూల్ కడప బైపాస్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రహదారిగా 19: 50 కోట్లతో శాంక్షన్ కావడం జరిగింది. అయితే ప్రస్తుతం పొద్దుటూరు రోడ్డు నుండి బద్వేల్ రోడ్డు వరకు మైదుకూరు పట్టణ కడప రోడ్లో ఊరు బయట నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణం వారు మైదుకూరు పట్టణంలో నుంచి పోయే నాలుగు లైన్ల రహదారిపై బ్రిడ్జిని ఏడు మీటర్ల ఏడు మీటర్ల ఇరుకు బ్రిడ్జిగా నిర్మాణం జరుపుటకు వర్కు మొదలుపెట్టడం జరిగింది. అలా కాకుండా పదిమీటర్ల పది మీటర్లకంతగా నిర్మాణం జరిపేటకు చర్యలు చేపట్టాలని అలా చేయకపోతే రైతు సేవ సమితిమైదుకూరునియోజకవర్గం లోని ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలను కలుపుకొని ఎన్ హెచ్ఐరహదారినిర్మాణాన్నిఅడ్డుకుంటామని తెలియ జేస్తున్నాము.ఈకార్యక్రమంలో ఏవి రమణతోపాటు. రైతుసంఘంసభ్యులు లక్ష్మయ్య, దండు వెంక టయ్య, ఎమ్మార్పీఎస్నాయకులువెంకటరమణ, పౌర హక్కులసంఘంనాయకులుకాశీఎం పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ గురైన శ్రీనివాససులుకుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గంటా నరహరి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని నూనెవారి పల్లెలో రక్షణ గోడలేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ షాక్ గురై ప్రమాద వశాత్తు పారిశుధ్య కార్మికుడు శ్రీనివాసులు(16) దుర్మరణం చెందాడు. మృతి చెందిన శ్రీనివాసుల కుటుంబాన్ని ప్రభుత్వఆసుపత్రిలో కలసి పరామర్శించారు. దహన సంస్కారాల కోసం 20వేల నగదును అందజేశారు. బాధిత కుటుంబాన్నీ అన్నీ విధాలా ఆదుకుంటామని, చిన్న కుమారుడిని ఉన్నత విద్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ట్రాన్స్ఫార్మర్స్‌లకు రక్షణ కంచె లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నా యని, పట్టణంలోఅనేక ప్రాంతంలో ఇదే సమస్య ఉందని మున్సిపల్ కార్మికుల ఆయన దృష్టికి తీసుకువచ్చారు.మునిసిపల్ పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూకన పల్లెలో మూగజీవాల రోదన

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లి మండలం లో బొబ్బర్ల వ్యాధితో మూగ జీవాల రోదన వర్ణనాతీతంగా మారింది. కళ్ళెదుటే నిర్జీవంగా కుప్పు కూలుతున్న జీవాలను చూసి పాడి రైతులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా నూకనపల్లె గ్రామంలో ఆవుల సంతతి వందల సంఖ్యలో ఉంది. గోమాతల్లో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారన్న ప్రగాఢ నమ్మకంతో హిందువులు వాటిని కన్నా బిడ్డల్లా చూసుకుంటారు. అలాంటి గోమాతలు వాటి దూడలకు ఒక్కసారిగా బొబ్బర్ల వ్యాధి రావడంతో వాటి యజమానుల పరిస్థితి దిక్కుతోచనిదిగా మారింది. బొబ్బర్ల వ్యాధితో నిర్జీవంగా పడి ఉన్న దూడలకు ఒళ్లంతా చీమలు పాకుతుంటే తమకు తెలిసిన వైద్యం చేస్తూ రైతులు అయోమయంలో పడ్డారు. పశువైద్యలు గ్రామంలో ఇటీవల పర్యటించి వైద్యం చేసిన ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 30 దూడలు రక్త గాయాలతో కొట్టుమిట్టాడుతున్నట్లు యజమానులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.అధి కారులు ఈవిషయం పై స్పందించాలని కోరుతున్నారు.

## కొడవలి నవజీవన్ మృతి అత్యంత దురదృష్టకరం

**- మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ చిన్నకు మారుడు కొడవలి నవజీవన్ (16) సోమవారం తన ద్విచక్ర వాహనంలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నుండి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు బైక్ బోల్తాపడి మృతి చెందాడు.విషయం తెలుసు కున్న మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆయన తనయు లు దొమ్మలపాటి యశస్వి రాజ్,చాణుక్య తేజలతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి నవజీవన్ భౌతికయానికి నివాళులర్పించారు.అనంతరం కొడవలి శివప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లా డుతూ చిన్నవయసులోనే రోడ్డు ప్రమాదంలో నవజీవన్ మృతి చెందడం అత్యంత దురదృష్టక రమన్నారు.నవజీవన్ ఎంతో చలాకీగా ఉండేవాడని,అతని మృతి తల్లిదండ్రులకు,కుటుంబ సభ్యులకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.దొమ్మలపాటి రమేష్ వెంట టిడిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## బాలల దినోత్సవ సందర్భంగా ముందస్తు ఆటల పోటీలు

**కాశినాయన మేజర్ న్యూస్:** మండలంలోని వరికుంట్ల విచారణలోని ఫాదర్ జయరాజ్ ఆధ్వర్యంలో బాలాయపల్లి వరి కుంట్ల ఎగువ వరికుంట్ల దిగువ నాయనపల్లి ఆకులరనిపల్లి గ్రామాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు అనే జవహర్లాల్ నెహ్రూ మాట్లాడిన పలుకులను మరొకసారి పిల్లలకు జ్ఞాపకం చేశారు. చిన్నపిల్లలలో భగవంతుడు ఉంటాడనే సంకల్పంతో వారికి ఆధ్యాత్మిక విలువల గురించి తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుమారుడు మృతి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట మండలం లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ప్రమాదంలో మదనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్,టిడిపి నాయకులు కొడవలి శివప్రసాద్ కుమారుడు కొడవలి నవజీవన్ (16) మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని నవజీవన్ భౌతికయానికి నివాళులర్పించి,శివప్రసాద్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగిన కొడవలి నవజీవన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తమను తీవ్రంగా కలచి వేసిందన్నారు.ఆ భగవంతుడు నవజీవన్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు.వారి వెంట టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,బాలు స్వామి,నవీన్ చౌదరి మరియు కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపండి

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు లోని తల్లిదండ్రులు తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి విజ్ఞప్తి చేశారు.కలసపాడు లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల పరిధిలోని బడి ఈడు పిల్లల ఇళ్ల వద్దకు వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాసీం వల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల విద్య కు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాడు నేడు తో పాఠశాలల సుందరీకరణ, టోఫెల్ ద్వారా ఆంగ్ల విద్య పై పట్టు సాధించేలా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అమ్మఒడి, డిజిటల్ బోధన వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలలలో విప్లవత్మాకమైన మార్పులు వచ్చాయన్నారు. పేదింటి బిడ్డలను ప్రభుత్వ బడికి పంపితే ఆ విద్యార్థికి అవసరమైన అన్ని సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. ఐ.ఎఫ్.పి బోర్డులతో బోధన ఒక్క ప్రభుత్వ పాఠశాలలలోనే అందుబాటులో ఉందన్నారు. విద్యార్థుల హాజరు శాతం తగ్గితే అమ్మ ఒడికి అనర్హులన్నారు. విద్యార్థులను ప్రతి రోజు బడికి పంపి వారి



ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఖాసీం వల్లి పిలుపుని చ్చారు. పేదింటి బిడ్డలు ప్రతిరోజు బడికి వచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొంది అభివృద్ధి బాటలో పయనించాలని ఆయన కోరారు.

## అవధాన పితామహులు సివి సుబ్బన్న



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సోమవారం ఉదయం అవధాన పితామహులు సివి సుబ్బన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ప్రముఖ రచయిత జింకా సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ 47 సంవత్సరాలలో సుబ్బన్న వెయ్యికి పైగా అవధానాలు నిర్వహించారు. అవధాన విద్యపై మైసూరు విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. అవధాన విద్యను గూర్చి వీరు రచించిన గ్రంధాన్ని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించారు. ఆయన చేసిన అవధానాలన్నింటినీ అవధాన ప్రబంధం త్రిపుటిః అనే బృహ గ్రంధంగా ప్రచురించారు. ప్రబంధాలు. నాటకాలు, శతకాలు ఇలా ఎన్నో ప్రక్రియలలో ఆయన రచనలు చేశారన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ కళాశాల అధ్యాపకులు కూరపాటి శ్రీనివాసులు రెడ్డి విశ్రాంత వ్యాయామధ్యాపకులు కోటా ఓబుల్ రెడ్డి రాష్ట్ర భాషా ఉపాధ్యాయ సంస్థ కోశాధికారి భోగా గంగాధర్ సాహితీప్రియులు హరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల రూరల్ మేజర్:** పులివెందుల శిల్పారామంలో ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహేష్ నాయిక అధ్వర్యంలో ఎర్రబల్లే తాండాకు చెందిన చిన్నారులచే క్లాసికల్ మరియు జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నీలపురి గాజుల ఓ నీలవేణి నిల్చుంటే కృష్ణవేణ, గోపికమ్మ చాలునులేమ్మా నీ నిదరా..., నీ బుల్లెట్టు బండెక్కి తదితెర నృత్యాలు తో హుషారుగా సాగింది. ఈ కార్యక్రమంలో మహేష్ నాయిక ,పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కామాక్షి సమేత వైద్యనాథ స్వామికి ప్రత్యేక పూజలు





**వల్లూరు మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుందిన పుష్పగిరి పుణ్యక్షేత్రంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజలు అభిషేకంలో కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి పాల్గొన్నారు, కామాక్షి సమేత శ్రీ వైద్యనాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, పవిత్ర కార్తీక మాసం ప్రారంభం కావడంతో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు, జిల్లా జడ్జికి ఆలయ అర్చకులు సుమంత్ దీక్షితులు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు, లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న అనంతరం సంతానం మల్లేశ్వర కాశీ విశ్వేశ్వర స్వామికి నిర్వహించిన అభిషేకంలో జిల్లా జడ్జి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక మండల తాహశిల్దార్ శంకర్రావు, వల్లూరు పోలీసులు, పురావస్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి ఓ న్యాయం-ప్రతిపక్షాలకి ఓ న్యాయమా...!

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ఏపీలో అధికార వైసీపీకి ఓ న్యాయం- ప్రతిపక్ష పార్టీలకు ఓ న్యాయమా అని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు ఆరోపించారు.సోమవారం ములకలచెరువులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ ఇటీవల తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసిపి చేపట్టిన సాధికారిక బస్సు యాత్రలో భాగంగా ములకలచెరువు బస్టాండ్ సర్కిల్ నడిరోడ్డుపై బహిరంగ సమావేశంలో టిడిపి వాళ్లను బస్సు కింద వేసి తొక్కించు కుంటూ పోతామని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అనిల్ కుమార్ యాదవ్ వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి,జి.రమణ,నరసింహారెడ్డి,బజంత్రీ రామాంజులు,శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరంలో వరుస హత్యలు. ఉలికిపడిన నగర ప్రజానీకం

**కడప సిటీ మేజర్ న్యూస్:** ప్రశాంతంగా ఉన్న కడప నగరం 24 గంటల్లో రెండు హత్యలు జరగ డంపై నగర ప్రజానికం కలవర పెడుతున్నారు ఎక్కడ చూసినా నగరంలో జరిగిన హత్యల గురించి మాట్లాడడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నది ప్రశాంతంగా దీపావళి పండుగ దినాన జరుపుకుంటున్న సమయంలో ఎల్ఐసి డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో అక్రమ సంబంధంతో మల్లికార్జున అనే వ్యక్తిని అత్యంత దారుణంగా కొడవలితో నరికి చంపడం చాలా బాధాకరమని స్థానికులు అంటున్నారు. మరొకహత్య సోమవారం చిన్నచౌక్ ఏరియాలోడబ్బులు బాకీ విషయంలో తలెత్తిన వివాదం..చిన్నచౌక్ ప్రాంతానికి చెందిన కిరణ్ దగ్గర 50 వేలు అప్పుగా తీసుకున్న సాయిపేటకు చెందిన మహేష్...గత రాత్రి ఇద్దరి మధ్య గొడవ.. జరిగిందని ఆ ప్రాంత ప్రజలు తెలిపారుకత్తితో డబ్బులు ఇచ్చిన కిరణ్ పై దాడి చేసిన మహేష్ అక్కడిక్కడే కిరణ్ మృతి కిరణ్ మృతదేహంతో చిన్నచౌక్ స్టేషన్‌లో లొంగిపోయిన మహేష్ పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ తరలించారు.

## నేడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

**- ఎంపీపీ జయ చంద్రారెడ్డి**



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరు సచివాలయం 2 నందు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దువ్వూరు సచివాలయం 2 నందు మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం జరుగునని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరవుతున్నట్లు జయ చంద్రారెడ్డి తెలిపారు. కావున సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

## ఆంధ్రాకు జగనన్నే ఎందుకు కావాలి

**కలసపాడు మేజర్ న్యూస్ :** ఆంధ్రకు జగనన్న ఎందుకు కావాలి అనే కార్య క్రమం కలసపాడు మండలం తెల్లపాడు గ్రామ సచివాలయం పరిధిలో 14.11.2023 వ 15వ తేదీ రాజుపాలెం 16వ తేదీ పుల్లారెడ్డి పల్లె 17వ తేదీ పిడుగుపల్లె 20వ తేదీ చెన్ను పల్లె 21వ తేదీ చింతలపల్లె 22వ తేదీ ఎగువ రామాపురం 23వ తేదీ ఎగువ తమలపల్లె ఆ గ్రామ పంచాయతీలలో జరుగును. ఈ కార్యక్రమానికి మండల నాయకులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు. జడ్పిటిసి మండల నాయకులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది అధికారులు తప్పక హాజరుకావాలని సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయాల కన్వీనర్లు గృహ సారథులు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ కలసపాడు తెలిపారు.

## శివాలయంలో శివోహం ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక శివాలయంలో, శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించామని సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శివోహం అన్నప్రసాద సేవా సంఘం కార్యదర్శి జూటూరు మధుసూదనరావు, భార్య లక్ష్మీ కుమారీ, కుమారులు సాయి కౌశిక్, రిషి ఆర్య సహకారంతో స్థానిక ఆగస్త్యేశ్వర దేవస్థానం ప్రాంగణంలో దాదాపు 500 మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారని వివరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవాసంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధులకు అన్నదానం

### ఘనంగా సుకృతి కృష్ణ జన్మదిన వేడుకలు - రెయిన్ షైన్ హాస్పిటల్ డాక్టర్ శివకృష్ణ

**కడప మేజర్ న్యూస్ :** అన్నదానం పుణ్యకార్యం అని మై హెల్ప్ యు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించిన కాజీపేట గ్రామానికి చెందిన డాక్టర్ వెంకటసుబ్బయ్య కుమారుడు రెయిన్ షైన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ శివ కృష్ణ, సోమవారం మై హెల్ప్ యు వృద్ధాశ్రమంలో వల్లూరు మండలం బీచువారిపల్లికి చెందిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సుకృతి కృష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన తండ్రి డాక్టర్ శివకృష్ణ తల్లి అపర్ణ, అలాగే అక్కడ ఉన్న వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ మా పాప సుకృతి కృష్ణ పుట్టినరోజు వేడుకలు వృద్ధుల మధ్యలో జరుపుకోని వారికి అన్నదానం నిర్వహించడం మేము చాలా సంతోషకరంగా భావిస్తున్నామని అన్నారు, అనంతరం శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం పుణ్యకార్యం అంటూ పుట్టినరోజు వేడుకలు వృద్ధుల మధ్యలో జరుపుకొని అక్కడ ఉన్నవారికి అన్నదానం నిర్వహించడం అభినందనీ యమని అలాగే డాక్టర్ శివకృష్ణకు కృతజ్ఞతలని తెలిపి, పాప సుకృతి కృష్ణ ఆయురారోగ్యాలు కలిగి గొప్ప చదువులు చదివి నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు, మా వృద్ధాశ్రమంలోకి వచ్చి వృద్ధులకు అన్నదానం నిర్వహించడం సంతోషకరంగా భావిస్తున్నామని మై హెల్ప్ యు వృద్ధాశ్రమం చైర్మన్ మౌర్య లక్ష్మణరావు అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సలహాదారుడు శ్రీ రామరాజ్యం భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, మల్లారెడ్డి, సాంబయ్య, డాక్టర్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు..



# ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సయ్యద్ ఖాసిం చెందిన ఇల్లు ఇటీవలే అగ్ని ప్రమాదంలో కాలిపోయింది దాదాపు లక్ష రూపాయలు నష్టం జరిగి ఇబ్బందులకు గురయ్యాడు , ఈ విషయం తెలుసుకున్న ముక్కా రూపనంద్ రెడ్డి ఆదివారం మండల కేంద్రంలో కాసింకు చెందిన ఇంటిని పరిశీలించిముక్కారూపానందరెడ్డిఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు చెక్కును అందజేసి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్శ్రీధర్రెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి ,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సానుగారి సుబ్బారెడ్డి , ముక్కా వారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ ,మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్ వల్లి ,జమీర్, అక్బర్, బాషా పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా తిమ్మసముద్రం శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**సుండుపల్లె మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామం బహుదా నది ఒడ్డున వెలసిన చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప,గోవింద,శివ మాలధారులకు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తునట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు లగిశెట్టి శంకర తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి డిసెంబర్ 24 వ తేదీ వరకు మధ్యాహ్నం మరియు రాత్రి మాలధారుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని,భక్తులు అందరు పాల్గొనాలని శంకర తెలిపారు. మండలతిమ్మసముద్రంగ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న భూపేష్ రెడ్డి



**కొండాపురం మేజర్న్యూస్ :** కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి కార్యకర్తలతో సమావేశం నిర్వహించి భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం, తల్లికి, ఆడబిడ్డలకు, నిరుద్యోగులకు అన్నదాత లకు ఆర్థిక సాయం చేసి వారి అభ్యున్నతికి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లోని ప్రతి అంశాన్ని కార్యకర్తలందరూ ప్రతి ఓటర్ కు చేర్చేలా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలనికార్యకర్తలకుసూచించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీటిడిపి మెంబర్ గోవర్ధన్ రెడ్డి, సురేష్ రెడ్డి, మండల అధ్యక్షులు గండ్లూరు నాగేశ్వర్రెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి జగదీష్ రెడ్డి, పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అరుణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు విష్ణు ప్రసాద్, నియోజకవర్గ విశ్వ బ్రాహ్మణ కమిటీ మెంబర్ నరసింహ ఆచారి,నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి రామ ప్రసాద్ రెడ్డి, సిఎం. సురేష్ రెడ్డి, అనిశెట్టి ప్రత్యూష రామసుబ్బారెడ్డి, గిరీష్ నాథ్, సాయి చరణ్, నరసింహ రెడ్డి మరియు కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

# వైకాపా పాలనపై ప్రజల్లో విసుగు



### - బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధ్వజం
### - తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**వేంపల్లె మేజర్ న్యూస్:** వైకాపా ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నందిపల్లి, తాటిమాకులపల్లి గ్రామాల్లో బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్టి, సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్, ఇతర టిడిపి నేతలు కలిసి గ్రామాల్లోని ఇంటింటా వెళ్లి ప్రభుత్వ వైఫల్యాను ప్రజలకు వివరించారు. అలాగే టిడిపి మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డిమాట్లా డుతూ వైకాపా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి విధ్వంస పాలనసాగిస్తున్నార న్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై ఏదోరకంగా ఇబ్బందులకు గురి చేయడం, అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు. అంతేకాకుండా కరెంటు, ఆర్టీసీబస్సు ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని వేస్తోందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధ్వజమెత్తారు. టిడిపితోనే గ్రామాలాభివృద్ధి,సంక్షేమాభివృద్ధిసాధ్యమని చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబు రూపొం దించిన మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులుఎన్ఎస్ దర్బార్, రామగంగిరెడ్డి, శ్రీరామరెడ్డి, గంగిరెడ్డి, వీరభద్ర, తెలంగాణ వలి, ఆర్వీ రమేష్, మల్లీ, సుధాకర్ రెడ్డి, గణేష్ నాయక్, పాములూరుచంటి, లక్ష్మీనారాయణ, నాగభూ షణం, ఈశ్వరయ్య, షేక్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైభవాన్ని చాటేలా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం మహాసభలు



**మైదుకూరు మేజర్న్యూస్ :** వైయస్సార్ జిల్లా చరిత్ర,సంస్కృతి, సాహిత్యాల విశిష్టతను దశదిశలా చాటేలా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం మహాసభలు డిసెంబరు 23, 24 తేదీలలో నిర్వహిస్తామని అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రచయితల సంఘం లోగోను ఆవిష్కరించారు. ప్రాచీన సాహిత్యం మొదలుకొని ఆధునిక సాహిత్యం వరకు పలు ప్రక్రియల్లోని అంశాలపై, జిల్లా చరిత్ర, సంస్కృతి, పర్యాటకం, పత్రికా రంగాలపై సదస్సులను, అవధానులతో స్వీయపరి చయం, కవిసమ్మేళనం, హాస్యావధానం తదితర అంశాలను నిర్వహించడం, కార్యక్రమాలకు ఆయా రంగాల్లో ప్రముఖులైన వారిని ముఖ్య అతిథులుగా, వక్తలుగా ఆహ్వానిస్తామన్నారు. ప్రత్యేక సంచికను కూడా వెలువరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు షేక్హుస్సేన్ సత్యాగ్ని, ఉపాధ్యక్షులు డా గానుగపెంట హను మంతరావు, డా చింతకుంట శివారెడ్డి, కార్యదర్శులు జింకా సుబ్రహ్మణ్యం, డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులు భూమిరెడ్డి స్వరూపరాణి, షేక్ షబ్బీర్, కోశాధికారి డా కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, సభ్యులు డా జి.వి.సాయిప్రసాద్, డా పెద్దిరెడ్డి నీలవేణి,డాపాలెంవేణుగోపాల్,డా వెల్లాల వేంకటేశ్వరాచారి,డాఎస్.రాజగోపాలరెడ్డి,లోగో చిత్రించిన కళాకారుడు సిహెచ్.వెంకటేశ్ పాల్గొన్నారు.

# వాజీర్ను పరామర్శించిన తులసి రెడ్డి

**కడప సిటీ మేజర్ న్యూస్ :** సోమవారం శ్యామల నర్సింగ్ హెూమ్ కడపలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న ప్రొద్దుటూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు పూల నజీర్ కొడుకు వాజిద్ ను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, చీకటి చార్లెస్, అరిపుల్లా, మల్లెం విజయభాస్కర్, గంగాధర్, ఉత్తన్న, అమర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న డాక్టర్ ఎన్.సేతు

### - మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్న్యూస్ :** ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్పవ్యక్తి విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు అని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్ బాషా కితాబునిచ్చారు.సోమవారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో టిడిపి నాయకులతో కలిసి డాక్టర్ ఎన్.సేతును శాలు వాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ విజయభారతి విద్యా సంస్థలను ఏర్పాటు చేసి డాక్టర్ వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సన్మార్గం లో నడిపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. నిరుపేద విద్యార్థులు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్న మహెూన్నత వ్యక్తి అని కొని యాడారు.ప్రభుత్వం అందించే విద్యా దీవెనతో సంబంధం లేకుండా నిరంతరం ఆయన దీవెనలు విద్యార్థులకు ఉంటా యనడంలో సందేహం లేదన్నారు. అత్యుత్తమ ఫలితాలతోప్రస్తుతంవిజయభారతి హైస్కూల్ రాష్ట్ర వ్యాప్త గుర్తింపు పొం దడం గర్వకారణ మన్నారు. అనంతరం ఆయనతో స్నేహ బంధాన్ని గుర్తు చేసుకుని,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి,టిడిపి నాయ కులు నాదెళ్ల విద్యాసాగర్, బాలు స్వామి,నవీన్ చౌదరి,నాదెళ్ల శివ,సహదేవ నాయుడు, పూల కుంట్ల హరిబాబు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేసిన సీఎం జగన్

– తెలుగు యువత నాయకుల ఆధ్వర్యంలో నిరసన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మదనపల్లి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు.రాష్ట్ర తెలుగు యువత పిలుపు మేరకు అంబేద్కర్ సర్కిల్ నందు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంపై అరుణ్ తేజ ఆధ్వర్యంలో మదనపల్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శాంతి యుతంగా నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా అరుణ్ తేజ మాట్లాడుతూ దేశమంతా ఆనందంతో దీపావళి జరుపుకుంటుంటే,మన రాష్ట్రంలోని నిరుద్యోగలకు వెంటనే జాబ్ క్యాలెం దరును విడుదల చేసి వారి జీవితలలో వెలుగుని తీసుకోరావాలని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని కోరుతున్నామ న్నారు.మోసపూరిత వాగ్దానా లలో భాగంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడు దల చేస్తామని యువత,విద్యార్థులను నమ్మించి ప్రచారంలో అడ్డగోలు హామీలిచ్చి అధికార పీఠం ఎక్కగానే హామీలను గాలికొదిలేశాం న్నారు. అయిదు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో మళ్ళీ కల్లబొల్లి కబుర్లతో,నయవంచన మాటలతో మోసం చేయడానికి మళ్ళీ సిద్దపడుతున్నార న్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని నిరుద్యోగ యువతఓటుతోవైకాపాప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మదనపల్లినియోజకవర్గంతెలుగుయువత అధ్యక్షులునాదెండ్లఅరుణ్‌తేజ,నవీన్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,శ్రీనాథ్‌రెడ్డి,అయూబ్‌బాషా, బావా జాన్, ప్రణయ్ రాయల్,గగన్ నాయుడు, రఘు, సాయి, చంటి తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తుకు బాబుతోనే గ్యారెంటీ : మేడా విజయ్ శేఖర్ రెడ్డి

**వీరబల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలంటే అనుభవశాలి అయిన నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే సాధ్యం అవుతుందని రాజంపేట నియోజకవర్గ నేత మేడా విజయ్ శేఖర్ రెడ్డి( బాబు ) అన్నారు.వీరబల్లి మండలం వంగిమళ్ల పెద్ద హరిజనవాడలో భవిషత్తుకు బాబు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడా విజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడప గడప తిరిగి చంద్రబాబు రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి అయితే ప్రజలకోసం ఇప్పటికే ప్రకటించిన ఆరు కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రస్తుత వై కా పా ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని,ఇసుక నుండి మందు వరకు అన్నింట్లో దోపిడీ పరిపాలన చేస్తోందని విమర్శించారు.అన్యాయాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రాజ్యాంగం నడవట్లేదని,ప్రస్తుత ప్రభుత్వం సొంత రాజ్యాంగన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. అన్యాయంగా చంద్రబాబు నాయుడుని కేసులలో ఇరికించాలని చూస్తున్నారని ఇలాంటి అప్రజాస్వామిక ప్రభుత్వాన్ని సాగానంపాలని ప్రజలను కోరారు.చంద్రబాబు ఆదేశిస్తే రాజంపేట నుండి పోటీ చేస్తానని,అవకాశం వస్తే నియోజకవర్గన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాబోయేది చంద్రబాబు నేతృత్వంలోని తెదేపా ప్రభుత్వమే అని ప్రజలందరికి మంచి జరుగుతుందని ఆయన మేడా



విజయ్ అన్నారు.కార్యక్రమంలోమాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షులుబండి ఈశ్వర్,తెదేపా యువత రాము యాదవ్, ముకుంద, పవన్,రవి, సురేంద్ర, యల్లయ్య,అలీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తొలగించిన క్షురకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

– రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యులు మంగళ ప్రభాకర్ డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్నటు వంటి క్షౌరవ వృత్తిదారులను (కేఓడి) పేరుతో విధులు నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని,(ప్రవేట్ ఏజెన్సీల్లో చేరాలని ఒత్తిడి చేయడం ఆపాలని అలానే ఉద్యోగు భద్రత కల్పించాలని) రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి సభ్యులు మంగళ ప్రభాకర్ డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు వైద్యం శాంతరామ్ ఆదేశాల మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ దేవాలయాల్లో పనిచేస్తున్నటువంటి తలనీలాలు తీసే నాయి బ్రాహ్మణలను పర్మినెంట్ చేస్తా అని హామీ ఇచ్చి చేయకపోగా,ప్రైవేట్ ఏజెన్సీలో పనిచేయాలని ఒత్తిడి తేవడం దుర్మార్గపు చర్య అన్నారు.



అలాగే తిరుమలలో పీస్ రేట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న 859 మంది క్షురకులను వెంటనే పర్మినెంట్ చేయాలని,తిరుమలలో పనిచేస్తున్న క్షురకులను ఏ ఇతర కార్పొరేషన్లో గాని,ప్రైవేట్ సంస్థల్లో గాని చేర్చకూడదన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానంలోనే పనిచేస్తున్న క్షౌరవ వృత్తిదారులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించినందుకు కొందరిని తప్పుడు రిపోర్టులు తయారుచేసి వారిని విధుల నుంచి తొలగించడం జరిగిందని,అలాగే వారికి సహకరించారని కొంతమంది తొలగించడం దురదృష్టకర మన్నారు.ఆరోగ్యం సరిగ్గా లేక సెలవు పెట్టడం వలన కొంత మందిని తొలగించడం సబబు కాదన్నారు. తొలగి ంచిన ప్రతి ఒక్క నాయీ బ్రాహ్మణులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు.(కేఓడీ) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఇప్పటి వరకు 7 గురు సభ్యులను శాశ్వతంగా, తొలగించారని,అలాగే 49 మందిపై కేఓడి విధా నాన్ని పెట్టడం జరిగింద న్నారు.తక్షణమే (కేఓడి)ని విధానాన్ని రద్దు పరుస్తూ,శాశ్వతంగా తొలగించిన ఏడు మందిని, అనేక కారణాలు ద్వారా తొలగించిన 49 మందిని విధుల్లోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మదన పల్లి నాయీ బ్రాహ్మణలు ముష్టూరి మంజు నాథ్,భజంత్రీ రామకృష్ణ, తనకంటి మంజునాథ్, కన్నెమడుగు మనోహర్, గుండ్లూరు రామంజులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ వైఫల్యమే



**కడప సిటీ మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కి కక్ష సాధింపు రాజకీయాలు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడన్నారుమద్యం ధరలు విపరీతంగా రెండంతలు పెంచి సామా న్యుడికి భారంగాతయారుచేశాడన్నారు. రాష్ట్రా నికి కావాల్సిన ప్రత్యేక హోదాను సాధించలేదు. నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేదు. ఇంకా తన ప్రభుత్వ హయాంలో పూర్తి కాదు కూడా... తమ పార్టీ పెద్దల కాంట్రాక్టుల కోసం చెత్త పన్ను వేసి చెత్తగా పరిపాలిస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా సక్రమంగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. అమ్మ ఒడి, విద్యా దీవెన లాంటి పథకాలు వల్ల సామాన్య జనానికి ఒరిగిందేమీ లేదు. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెంచినందున సామాన్యుడు జీవితం దుర్లభం అయింది అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పొందింద న్నారు. ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు ఇస్తానని దేశ ప్రజలందరినీ మోసం చేశారు. అదాని, అంబానీ లాంటి వాళ్ల కోసంరైల్వే,ఎయిర్ఇండియా,ఓడరేవులు, టెలికామ్ రంగాన్ని తదితరులన్నిటిని కాంగ్రెస్ పార్టీ పెంచి పోషించిన ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటు వారికి అప్పనంగా అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారు. దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని కులాలను మతాలను ప్రాంతాలను విభజించి మోడీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా పరిపాలిస్తున్నారు. పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలనుఆకాశానికిపెంచేశారు దేశాన్ని పరిపాలించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేకహోదాప్రత్యేక ప్యాకేజీ అమలు చేయలేదు. అన్నిరంగాల్లోనూపూర్తిగావిఫలమయ్యారని విమర్శించారు. మీడియా సమావేశంలో హరిప్రసాద్, కదిరి ప్రసాద్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# నూరుల్లా మొబైల్స్ ప్రారంభోత్సవం



రిబ్బన్ కట్ చేస్తున్న మత గురువు షర్ఫుద్దీన్ సాహేబ్, జిన్నా షరీఫ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ట్రంక్ రోడ్డు, సుబేదార్ మండి పక్కన సోమవారం ఉదయం నూరుల్లా మొబైల్స్, సేల్స్, సర్వీస్ యజమాని ఆహ్వానం మేరకు జిన్నా సేవా సంస్థ వ్యవస్థాపకుడు, వైసిపి నాయకుడు జిన్నా షరీఫ్, ముస్లిం మత గురువు, ప్రభుత్వ సర్కాజీ షర్ఫుద్దీన్ సాహెబ్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా వారు మాట్లా డుతూ మంచి నాణ్యమైన మొబైల్స్ వికరించి కస్టమర్ల మన్ననలను పొందాలని వారు అన్నారు. నూరుల్లా మొబైల్స్ సేల్స్ మరియు సర్వీస్ వ్యాపార రంగంలో దినదినాభి వృద్ధి చెందాలని షరీఫ్ ,షర్ఫుద్దీన్ లు ఆకాంక్షిం చారు.ఈకార్యక్రమంలో జిన్నా ఆరీఫ్,అజీజుల్లా, అబ్దుల్ సలాం,ఇమ్రాన్, హబీబ్, తదితరులు పాల్గొని ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రారంభోత్సవములో ప్రత్యేక దువా చేస్తున్న దృశ్యం

# చిట్వేలి మండలంలో ఆనందోత్సవాలు మధ్య దీపావళి

**చిట్వేలి మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉదయం పూజా పునస్కారాలు పూర్తి చేసుకుని సాయంత్రం పూట గ్రామాలలో నరకాసుర వద పురస్కరించుకుని ప్రతి ఇంటా దీపాల పండుగ జరుగుచున్నది దీపావళి పండుగ రోజు ప్రస్తుతం పేదవారికి సంతోషాన్ని మిగల్చకపోవడం బాధాకరము ఆకాశం అంటుతున్న ధరలు పేదవాడు టపాసుల దుకాణం దగ్గరికి వెళ్లాలన్న ఆందోళన చెందుతున్న రోజులవి ఏది ఏమైనప్పటికీ చిట్వేలి మండల వ్యాప్తంగా ఎటువంటి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పిల్లలు పెద్దలు అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవడం శుభపరిణమని సమాజ సేవకులు చిట్వేలి మండల కష్టసుఖాలలో పాలుపంచుకునే వ్యక్తి దాడి ఇంతియాజ్ తెలియజేశారు చిట్వేలి లో హిందూ ముస్లింలు అనే భేదం లేకుండా తమ కూడా దీపావళి పండుగను వైభవంగా జరుపుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు హిందూ ముస్లింల ఐక్యతకు చిట్వేలి ప్రజలు ఎప్పుడూ ముందుంటారని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు

# అనాధ వృద్ధులకు అన్నదానం

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఆదివారం స్థానిక ఎంపిటిసి సభ్యురాలు పద్మా జయలక్ష్మీదేవి, వైకాపా నేత పద్మా రెడ్డిరాజ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అనాధవృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీచేశారు.తనఅమ్మ పద్మా వెంకట సుబ్బమ్మ 24వ వర్ధంతి సంద ర్భంగా అనాధ వృద్దాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసినట్లు వైకాపా నేత పద్మా రెడ్డిరాజ్ కుమార్ తెలిపారు. ప్రతి ఏటా ఆమె వర్ధంతిని పురస్కరిం చుకొని అనాధవృద్ధులకుఅన్నదానం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ సేవాభావంకలిగి,ఆపదలోఉన్నవారికిఆసరాగా నిలవాలని, తోడ్పాటుఅందించాలని కోరారు. అనాధవృద్ధుల పట్ల బాధ్యతపరమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొత్తూరు రెడ్డయ్య,కుటుంబసభ్యులు,ఆశ్రమనిర్వాహకుడువెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్న వైకాపా నేత పద్మా రెడ్డిరాజ్ కుమార్

# కార్తీక మాస వనభోజన మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

– కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయండి



**కడప మేజర్ న్యూస్ :** తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను సోమవారం కడప నగరం ఎర్రముక్కపల్లి లో గల శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయ ఆవరణంలో ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవాధ్యక్షులు గోవిందు నాగరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఆనవాయితీగా తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని డిసెంబర్ నెల 10వ తేదీ ఆదివారం రాజంపేట రోడ్డు కనుమలోపల్లి వద్దగల 108 శివలింగాల మహా శివలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తో గటవీర క్షత్రియ కుల బాంధవ్యులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా పిల్లలకు, పెద్దలకు, మహిళలకు వివిధరకాలఆటలపోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కూడాఉంటుందనితెలిపారు. కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో తొగట వీర క పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి జగన్

– టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తన అసమర్ధ పాలనతో రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు. సోమ వారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట ఆపార్టీ నాయకులతో కలిసి ఈ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలని ప్రశ్నించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడానికే వైకాపా నాయకులు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.ప్రస్తుతం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం తీసుకొచ్చారన్నారు.మళ్లీ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.సచివాలయాల దగ్గర ప్రభుత్వ ఉద్యోగులచే వైయస్సార్సీపి జెండా ఎగుంవేసి వైసీపీ కార్యాలయాలుగా మార్చినందుకా,పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేసినం దుకా, రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు రద్దు చేసినందుకా,ప్రజలకు కరెంట్ చార్జీలు తగ్గిస్తానని చెప్పి కరెంట్ చార్జీలు పెంచినందుకా, ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచినందుకు జగన్ కావాలా, మద్యనిషేధం చేస్తానని సామాన్యుల ప్రజల నడ్డివిరిచి రేట్లు పెంచి ప్రాణాలతో చెలగాట మాడినందుకా,అమరావతి రైతులను మోసం చేసి రాజధాని లేకుండా చేసినందుకా, ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా చేసినందుకా,ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రజలకు ఏం ఒరగపెట్టారని ఆయన సూటిగా ప్రశ్నించారు. తన విధానాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన ముఖ్యమంత్రి జగన్ ను ప్రజలు మరోసారి నమ్మేపరిస్థితులు లేరని,వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రతాప్,బద్దెల రాజన్న,రామమూర్తి,రామచంద్ర నాయుడు, వెంకటరమణ,రెడ్డప్ప నాయుడు,నాదెండ్ల అరుణ్ (చింటూ) తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో పారిశుధ్య కార్మికుడు మృతి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం నూనెవారి పల్లెలో ప్రమాద వశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మ్ షాక్ కొట్టి పారిశుధ్య కార్మికుడు దుర్మరణం...అయ్యారు.శ్రీని వాసు లు (18) అనే యువకుడు జేసిబి డోర్ తీసి దిగే సమయం లో జరిగిన దుర్ఘటన జరిగింది.ట్రాన్స్ఫార్మర్స్ కు రక్షణ గోడలేకపోవడంతోప్రమాదంజరిగిందని మృతునితల్లీ,ఆరోపణ శ్రీనివాసులుమృతదేహానికిపంచానామానిమిత్తంరాజంపేట ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారురాజంపేట పోలీసులుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునారు

# ఐటిడిపి అధ్యక్షుడిగా అమర్నాథ్



**కొండాపురం మేజర్‌న్యూస్ :** కొండాపురం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్రీ ఒంటెద్దు అమర్ నాథ్ లింగారెడ్డిని కొండాపురం మండలం ఐటిడిపి అధ్యక్షుడిగా నియమించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ చదిపిరాళ్లభూపేష్‌సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగాఅమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూనాపై నమ్మకంఉంచి ఈ బాధ్యత అప్పగించిన భూపేష్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో భూపేష్ రెడ్డి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# వి.వి.రమణ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు దుప్పట్లు వితరణ

– హాజరైన మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప మాలధారులకు ,భవన నిర్మాణ కార్మికులకు విశ్రాంత ఐఎన్జీ వైశ్యా బ్యాంకు ఉద్యోగి వి.వెంకట రమణ ఆధ్వర్యంలో దుప్పట్లు వితరణ చేయడంతోపాటు అయన సేవా స్ఫూర్తి ఆదర్శనీయనని మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా కితాబునిచ్చారు.ఆదివారం సాయంత్రం స్థానిక నిమ్మనపల్లి రోడ్డు,బసినికొండ వద్ద గల సందీప్ ట్రేడర్స్ నందు జరిగిన దుప్పట్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు షాజహాన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐఎన్జీ బ్యాంకు విశ్రాంత ఉద్యోగి వి.వెంకటరమణ,షాజహాన్ బాషాను శాలువాతో సన్మానించిన అనంతరం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఐఎన్జీ వైశ్యా బ్యాంకు విశ్రాంత ఉద్యోగి వి.వెంకటరమణ ప్రతి ఏటా అనవాయితీగా సేవా కార్య క్రమాలు నిర్వహి ంచడం అయన సేవా స్ఫూర్తికి నిదర్శనమ న్నారు.ఇప్పటికే అనేక సార్లు పేదలకు, వృద్దులకు ,యాచకులకు, విద్యార్థులకు రగ్గులు పంపిణి చేయగా,ఇప్పుడు అయ్యప్ప స్వాములకు, భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకంగాఅందించడంఆదర్శనీయమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్ర మంలో తనను భాగస్వా య్యం చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఐఎన్జీ వైశ్యా బ్యాంకు విశ్రాంత ఉద్యోగి వి.వెంకట రమణ మాట్లాడుతూ దీపావళి పండుగ రోజు అయ్యప్ప స్వాములకు,కార్మికులకు,పేదలకు రగ్గుల పంపిణి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.తాను ప్రతిఏటా శీతాకాలంలో అనవాయితీగాఈ కార్యక్రమంకొనసాగిస్తున్నా మన్నారు.రానున్న రోజుల్లోను మరిన్నిసేవా కార్యక్రమాలుచేయడానికి ముందుం టానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్జీ బ్యాంకు విశ్రాంతఉద్యోగివి.వెంకట రమణ కుటు ంబసభ్యులు విజయకుమారి,విజయ్ కుమార్,టిడిపి నాయకులు గిరీష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం చేసుకోండి



నీలకంఠరావుపేటలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు మహబూబ్ బాషా

**రామాపురం మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను నిరు పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ గ్యాస్ యజమాని సి వి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠ్రా రావు పేటలో సోమవారం ఉజ్వల గ్యాస్ కనెక్షన్లును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంతవరకు గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి యోజన ఉజ్వల యోజన పథకం కింద పేదలకు ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ టిడిపి నాయకుడు నీలకంఠరావుపేట గ్రామ ఉపసర్పంచ్ ఎస్ మహబూబ్ బాషా. రవి,వంశీ, రేష్మ,సభిరా, ముబిన. తహసిక్. షేక్ రహమతున్నషా ,షహిన.సర్దార్ నిషా,బి శ్రావణి,బి రెడ్డమ్మ,షఫీ ఉల్లా,తహర్ వల్లి.మహమ్మద్ అలీ నాదర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు టౌన్ పరిధిలో సర్వాయి పల్లె రోడ్డులో నివసిస్తున్న షేక్ అహ్మద్ హుస్సేన్ షేక్ హసీనా వారి కూతురు షేక్ షహనా 10 సంవత్సరాల వయసు బ్రెయిన్ క్యాన్సర్ తో రెండు సంవత్సరాల నుంచి బాధపడుతుంది పాప తల్లిదండ్రులు ప్రాణదాత సేవా సమితి వారిని సభ్యులు సంప్రదించంగ ప్రాణదాత సేవా సమితి సభ్యులు దాతల సహకారంతో ఆ పాప తల్లిదండ్రులకు 30 వేల రూపాయలు చెక్కు అందించడం జరిగినది దాతలు దిలీప్ కుమార్ రెడ్డి రాంబాబు మనోహర్ పాల్గొన్నవారు కొరపాడు వేణు ఆకే పాటి శంకర్ రెడ్డి అంపయ్యసునీల్ రాజుగారు పాల్గొనడం జరిగింది.

# రైతులు పంట సాగులో అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలే లక్ష్యంగా వేసుకోవాలి

**రామాపురం మేజర్‌న్యూస్ :** పంట సాగులో రైతులు అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలను ఎంచుకోవాలని అంకూర్ సీడ్స్ కంపెనీ అధికారి సుబ్బారెడ్డి ఆదివారం రైతులకు తెలియజేశారు రామాపురం మండలం మన్నేరు వాండ్లపల్లె రైతు నాగేంద్ర అంకుర్ సీడ్స్ వరిలో సాధనా రకం, బెండలో యాషిక రకం విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడి సాధించినట్లు తెలిపారు రఘు అగ్రి కేర్ ప్రతినిధి రఘు తో కలిసి రైతుల క్షేత్రస్థాయి పంట పరిశీలన చేపట్టారు సాధన రకం వరి సాగు తో ఒక ఎకరానికి 45 నుండి 50 బస్తాలు వరి దిగుబడి వచ్చినట్లు తెలిపారు, బెండ రకం యాసిక మంచి నాణ్యమైన దిగుబడివచ్చినట్లు తెలిపారు మార్కెట్లో మిగతా రకాల కన్న మంచి దిగుబడి వస్తున్నట్లు రైతులు తెలిపారు 65 నుంచి 70 కోతులు వస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు



## నేటి నుండి కార్తీక శోభ
## -పూజలకు ముస్తాబవుతున్న శైవ క్షేత్రాలు



**పులివెందుల మేజర్ న్యూస్:** పరమశివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసమని దీపావళి పండుగ అమావాస్య అనంతరం వచ్చే రోజే కార్తీక మాసంగా ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మంగళవారం నుండి కార్తీక మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో శైవ క్షేత్రాలు కార్తిక శోభ సంతరించుకునేందుకు ముస్తాబ్ అవుతున్నాయి. అన్ని మాసాలలో కల్లా ఎంతో పవిత్రమైనటువంటి కార్తీక మాస ప్రారంభ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రధాన శైవ క్షేత్రాలు అయినటువంటి పార్నపల్లి కోన మల్లేశ్వర స్వామి నామాల గుండు, సిద్ధ లింగేశ్వర స్వామి, భానుకోట భైరవేశ్వర స్వామి, కోతి సమాధి వద్ద ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి, పంచలింగాల కోన మరియు గుండాలయ్య కోన, మోపురి దేవాలయాలు తదితర శైవ క్షేత్రాలలో పరమశివునికి పూజలు నిర్వహించేందుకు ఆలయ కమిటీలు అన్ని రకాల చర్యలు చేపట్టగా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్ఠలతో పూజలు నిర్వహించేందుకు సమాయత్నం కావడం జరుగుతుంది.

## ఘనంగా నామ ఎరుకలయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతా శ్రమంలో నామా ఎరుకలయ్య (ఏకంసానంద గిరి స్వామి), నామా కమ లాక్షుమ్మ ఆరాధనా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఎరుకలయ్య, కమ లాక్షుమ్మ విగ్రహాలకు, శ్రీ కృష్ణుని మూలవిరాట క్కు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. సామూహికంగా గీతాపారాయణం భక్తులు చేశారు. దేవాదాయశాఖ ఏసీ శంకర బాలాజి మాట్లాడుతూ నామా ఎరుకలయ్య సేవలను కొనియాడారు. ఆయన సేవా కార్యక్రమాలను ఈనెల 12వ తేదీ నుంచి 21 వరకు ఆరాధన కార్యక్రమాలు, కోనసాగించడంతో పాటు ఆయన ఆశయాల సాధన కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అవధాని నరాల రామారెడ్డి ఆరాధనా మహోత్సవాలలో పాల్గొని వారికి ఘనంగా నివాళి అర్పించారు. మధ్యాహ్నం 1500 మంది పైగా భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. విజయేశ్వరి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. సాయంత్రం యడవల్లి రమణయ్య భాగవతార్ నిర్వహించిన కృష్ణ ఆలాపన, వీరబ్రహ్మేంద్రస్వామి ఉపాసకులు కృష్ణమాచార్యులతో నిర్వహించిన కాలజ్ఞాన ప్రవచనాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శైవాగమ వేదపాఠశాల విద్యార్థులు. ఆశ్రమంలోని విద్యాసంస్థల అధ్యాపకులు, యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా మంగళవారం సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమం ఉంటుందని భక్తులు పాల్గొనాలని ఏసీ శంకర బాలాజి కోరారు.

### సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

# హ్యాట్రిక్ హిట్స్‌తో సవాల్ విసురుతున్న బాలయ్య!



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి చిత్రాల ద్వారా వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాత, కొత్తతరం హీరోలందరికీ సవాల్ విసురుతూ, తన ప్రతిచిత్రంలో నూతనత్వాన్ని అందించి అభిమానులను అలరించడమే కాకుండా మంచి సందేశాత్మ కతతో ప్రేక్షకులను మెప్పించి శరవేగంగా దూసుకునిపోతూ స్థానికపట్టణంలో నందమూరి బాలకృష్ణ నటించిన చిత్రాలు అఖండ (91,60,354), వీరసింహారెడ్డి (80,21,000), భగవంత్ కేసరి(75,36,305) వరుస విజయాలు సాధించి హ్యాట్రిక్ కొట్టిన ఏకైక హీరోగా అలాగే ఆ మూడుచిత్రాలు కలెక్షన్ల కుంభవృష్టితో వరుసగా ఒక్కొక్కటి 75 లక్షలు పైగా గ్రాస్ వసూలు చేసి ఆల్ టైమ్ టౌన్ రికార్డ్ సృష్టించిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గుర్రప్పయాదవ్ సహకారంతో స్థానిక సుధ థియేటర్‌లో థియేటర్ యాజమాన్యం తరపున ధరణికి శాలువాకప్పి, పూలమాల వేసి సత్కరించి, కేక్ కట్ చేసి థియేటర్ కు వచ్చిన ప్రేక్షకులందరికీ మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, సింహా శేఖర్ యాదవ్, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సి.జె.వెంకటసుబ్బయ్య, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ యస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్. మల్లికార్జున, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు తాటి సుధాకర్ యాదవ్, బాలు, గంగుల చైతన్యకృష్ణారెడ్డి, చెన్నయ్య, మహబూబ్ బాష కార్యవర్గసభ్యులు కాసారపు సూరి, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.

# టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీ వెన్నులో వణుకు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా తయారు చేశారని, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మండిపడ్డారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో పథకాల గురించి చెబుతూ గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ ను దారిలో పెట్టేలా,టీడీపీ మేనిఫెస్టో ఉందని రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యుత్తమ ప్రణాళిక, నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఆమె తెలియజేశారు.ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 50 ఏళ్లు ఉన్న ప్రతి యువతి, మహిళకు రూ.1500 సాయం. జిల్లా పరిధిలో ఆడ బిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ప్రతీ బిడ్డకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితం. యువగళమ్ పథకం కింద 20 లక్షల మందికి ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేల భృతి. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయల సాయం.బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా నిలుస్తాం. ఇంటింటికీ మంచి నీటి పథకం ద్వారా ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్. పూర్ టు రిచ్ పథకం ద్వారా నిరుపేదల ఆర్థిక స్తోమతను పెంచే ప్రణాళికలను రూపొందిస్తాం, తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు చూసి వైసిపి పార్టీకి జగన్ మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుట్టిందని, ఈ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో ఎంతో ఆసక్తిని రేపుతున్నాయని ప్రజలు ఆకర్షితులవుతున్నారని, ఇంటలిజెన్స్ రిపోర్ట్ ద్వారా తెలుసుకొని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నానాటికి రోజురోజుకీ పెరుగుతున్న గ్రాఫ్, అలాగే ప్రజల్లో టిడిపికి పెరుగుతున్న సానుకూలతను చూసి ఎక్కడ తాను ఓడిపోతానన్న భయంతో జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అన్యాయంగా సునకా ఆనందం పొందడానికి ఎటువంటి ఆధారాలు లేకున్నా స్కిల్ డెవలప్మెంట్ స్కాం అని సృష్టించి ప్రజల్లో నారా చంద్రబాబునాయుడుకి వస్తున్న ఆదరణను దిగజార్చడానికి కుట్రనుకోండి, అన్యాయంగా శ్రీ నారా చంద్రబాబునాయుడు ఎటువంటి తప్పు చేయకుండా ఆయనను జైల్లో పెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులను క్యాడర్ను భయభ్రాంతులకు గురి చేయాలని తద్వారా రాబోయే 2024 ఎన్నికల్లో లబ్ది పొందాలని పండిన పన్నాగమే, ఈ జగన్మోహన్ రెడ్డి రచించిన స్కిల్ డెవలప్మెంట్ స్కీం అని ఆమె పేర్కొన్నారు. సామాజిక సమన్యాయం సోషల్ ఇంజనీరింగ్ అని పెద్ద పెద్ద పదాలు వాడే జగన్మోహన్ రెడ్డి ఇవాళ సోషల్ ఇంజనీరింగ్ అని తన పార్టీలో ఉండే రెడ్డి సామాజిక వర్గానికి సమన్యాయం చేశాడే తప్ప ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఏ సామాజిక వర్గానికి వైసీపీ ప్రభుత్వం ద్వారా ఎటువంటి లబ్ధి లభించలేదు. మరీ ముఖ్యంగా ముస్లిం మైనారిటీల పక్షపాతి అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో తన మేనిఫెస్టోని ఖురాన్ తో పోలుస్తూ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అతి పవిత్రమైన ఖురాన్ ను అవమానించిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆమె దుయ్యబట్టారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

## గోడపత్రాలు ఆవిష్కరణ



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఈనెల 15న విజయవాడలో జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలంటూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ సోమవారం యర్రగుంట్ల మండల కేంద్రంలో బహిరంగ గోడపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లక్షమందితో ప్రజాప్రదర్శన బహిరంగ సభ నిర్వహించ బోతున్నామని, గ్రామీణ అభివృద్ధికి, గ్రామీణ మహిళ ప్రజల జీవనాధారం అయిన పాడి పరిశ్రమ వ్యవసాయ అభివృద్ధి ప్రధానమైనదని దానికి నిర్లక్ష్యం చేస్తున్నారు. పట్టణాల అభివృద్ధి అంటే అసంఘటిత కార్మికుల పని ఉపాధి పరిస్థితులు మెరుగుపరచడం వారి కూలీ జీతభత్యాలు నేటి ధరలను తగ్గించడమనే విషయాలను పూర్తిగా రాష్ట్ర వైసిపి ప్రభుత్వం మరిచిందన్నారు. జిల్లా నుండి యువతి యువకులు వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మల్లయ్యసన్నిధిలో మహిళలు కేదారేశ్వరి నోములు...



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండ శివాలయంలో మొదటి కార్తీక సోమవారం సందర్భంగా మహిళలు కేదారేశ్వరి దేవికి నోములు నోచుకున్నారు. ఉదయం మల్లయ్య కొండ కు కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఆలయంలోని కేదారేశ్వరి దేవికి మహిళలు ఉపవాస దీక్షతో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సహస్రనామార్చన ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి లు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి సాష్టాంగ ప్రమాణాలు చేసి నోములు నోచుకున్నారు. ఈ సందర్భంగా మల్లయ్య కొండ శివనామ స్మరణతో మారు మ్రోగింది.అదేవిధంగా గౌరీ మాత ఆలయం, వెలుగు మల్లమ్మ ఆలయాలలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు కొండ చైర్మన్ కె.ఆర్ మల్ రెడ్డి, ఈవో రమణ ఆధ్వర్యంలో తాగునీరు, భోజన వసతి ఏర్పాట్లు చేయగా మదనపల్లి ఒకటవ డిపో మేనేజర్ మల్లయ్య కొండకు భక్తుల సౌకర్యార్థం మూడు బస్సులతో ప్రయాణికులు తరలించడం విశేషం.

## మృతునికి శ్రద్ధాంజలి ఘటించిన టిడిపి ఇన్చార్జి బొజ్జ రోషన్న



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లె గ్రామ పంచాయతీ లోని పాతరామాపురం గ్రామములో షైక్ మహబూబ్ బాషా కుమారుడు చిన్న మహబూబ్ వల్లి ఇటీవల ప్రమాద కారణంగా తీవ్రగాయాలయి తిరుపతి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ 10/11/2023 సాయంత్రం తుది శ్వాసవిడిచారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జ రోషన్న ఆదివారం ఉదయం పాత రామాపురం గ్రామం లోని స్వగ్రామములో చిన్నమహబూబ్ బాష పార్ధివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబాన్ని ఓదార్చి నారు. కార్యక్రమం లో మండల ఇంచార్జి వెంకటరామిరెడ్డి,సలహాదారులు చెముడూనాగేంద్రరావు ,ప్రధాన కార్యదర్శి బత్తుల భద్రయ్య , బారెడ్డి నారాయణ రెడ్డి , జిల్లెల్ల రామాంజనేయ రెడ్డి ,సింగలరెడ్డి కృష్ణారెడ్డి,గ్రామ నాయకులు వెంకటసుబ్బారెడ్డి గారు. మండలబీసీ కన్వీనర్ షేక్ సలీం , అక్కిశెట్టి నాగేంద్ర పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఆరోగ్యమాత ప్రతిష్టోత్సవం



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్లుగారి పల్లెలో నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ఆరోగ్యమాత ప్రతిష్ట ఉత్సవాలు జరుగుతాయని ఎల్లుగారి పల్లె స్థానిక గ్రామానికి చెందిన ఫాదర్ సల్లా మనోహర్, వీరప్పల్లి విచారణ గురువు టి రమేష్ తెలిపారు. ఆరోగ్యమాత గా కొలువుతీరిన పరిశుద్ధ కన్య మరియమ్మ అనారోగ్యాన్ని సమస్త కష్టాలను పారద్రోలి ఆరోగ్యాలను, వరాలతో పాటు సకల ఐశ్వర్యాలను సమృద్ధిఐన దీవెనలు అందిస్తుందని వారు అన్నారు, ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా తల్లి చెంతకు చేరి నిండు మనసుతో ప్రార్థించి తల్లి మేలులను పొందాలన్నారు. ఆరోగ్యమాత స్వరూపాన్ని, మంటపాన్ని కడప మేత్రాసన అపోస్తులికా పాలన అధికారి రెవ బిషప్ డాక్టర్ గాలి బాలి ప్రతిష్టిస్తారని తెలిపారు. అనంతరం దివ్యబలి పూజను బిషప్ గాలిబాలి జిల్లాలోని గురువులతో కలిసి నిర్వహిస్తారని, హైదరాబాద్ కు చెందిన ఈవిడ సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో మనసుకు ఆనందం, ఉత్సాహం కలిగించే ఆధ్యాత్మిక క్రైస్తవ భక్తి పాటల కచేరి నిర్వహించబ డుతుందన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, జిల్లాలోని కతోలిక గురువులు అమ్మ గార్లు వివిధ సంఘాల ప్రతినిధులు పెద్దలు హాజరవుతారని చెప్పారు. పూజ అనంతరం విశ్వాసులకు ప్రేమ విందు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.

## నూతన ఎస్ఐని కలిసిన ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్...

**కాశి నాయన మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)కాశినాయన ఆధ్వర్యంలో కాశినాయన మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్.ఐ అమర్నాథ్ రెడ్డి సార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్.ఈ సందర్భంగా ఎస్.ఐ కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.





# భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి గార్మి పండుగ

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి గర్మి పండుగ దస్తగిరి స్వామి గార్వి షరీఫ్ పండుగ సందర్భంగా సోమవారం రాత్రి 7 గంటలకు పట్టణంలోని మిఠాయి గిరి వీధిలో ఉన్న పురాతన దస్తగిరి స్వామి దర్గాలో మిఠాయిగిరి వీధికి చెందిన ముస్లిం పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు అందరూ కలిసి కట్టుగా దస్తగిరి స్వామి పెద్ద జండాలను పట్టణంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి ఎంతో భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి గార్మి పండుగ నిర్వహించారు. ఈ గ్యార్మి పండుగలో జామియా మసీద్ పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ పాషా ఖాద్రి మరియు గురువులు సయ్యద్షా గౌస్ పాషా ఖాద్రి, మోసిన్ పాషాఖాద్రి లు పాల్గొన్నారు.ఈసందర్భంగా పీఠాధిపతి దస్తగిరి స్వామి దర్గాలో జెండాలను ఆవిష్కరించారు. అనంతరం దస్తగిరి స్వామి వారికి ప్రత్యేక ఫాతేహా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ దస్తగిరి స్వామి మహిమల గురించి భక్తులకు వివరించారు. భక్తితో దస్తగిరి స్వామిని కొలిచి ఎలాంటి కోరికలు కోరుకున్న వారి కోరికలు కచ్చితంగా తీరుతాయని ప్రజల నమ్మకం అని తెలిపారు. అంతేకాకుండా దస్తగిరి స్వామిని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో కొలుస్తారని, ఎలాంటిఅనారోగ్య సమస్యలు ఉన్నా దస్తగిరి స్వామిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించబడతాయనితెలిపారు. అనంతరం స్వామి దర్గాలో ప్రత్యేక ఫాతిహా నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గార్మి పండుగలో పాల్గొన్న దాదాపు 2000 మందికి పైగా భక్తులకు దర్గా కమిటీ వారు అన్నదానం నిర్వహించారు. పండుగలో పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు, తాము జీవిత కాలంలో చేసినతప్పులు మన్నించి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు గౌస్ పాషా ఖాద్రీ, మోసిన్ పాష ఖాద్రి, వేలాది సంఖ్యలోముస్లిం సోదర సోదరీమణులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరసన దిక్షను జయప్రదం చేయండి



**రాయచోటి, మేజర్ న్యూస్:** కృష్ణ జలాల పునః పంపిణీ పై రెండు తెలుగు రాష్ట్రాలకు ఏ పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 20,21న విజయవాడలో జరుగు 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగినది. అనంతరం గోడపత్రాల విడుదలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రాజెక్టుల వారీగా 811 టిఎంసిలు కేటాయించగా విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకుంటున్నాయన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటు ను బ్రిజేష్ కుమార్ కాల రాయడంపై సుప్రీంకోర్టులో వ్యాజ్యము నడుస్తోందన్నారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా, బ్రిజేష్ కుమార్ తీర్పు అమల్లోకి రాకుండానే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఓట్ల కోసం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జఠిలం చేసి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. అందుకోసం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అనుమతి లేని కేటాయింపులు లేని ఎగువభద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్నందువల్ల ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం కృష్ణ నీటి వివాదాలపై 4 రాష్ట్రాల మధ్య సమస్య పరిష్కారం కాకముందే రెండు రాష్ట్రాల మధ్య ఉన్న పంపిణీ చేసేందుకు తిరిగి బ్రిజేష్ కుమార్ ట్రిబనల్ కు కట్టబెట్టడం వెనుక ఆంధ్ర రాష్ట్రానికి అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. కేంద్రంలో బిజెపి విభజన చట్టంలో పొందుపరిచిన హామీలకు తిలోదకాలు ఇచ్చి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎం నర్సింహులు సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్ శ్రీనివాసులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ నాయక్, మురళి, చిన్నయ్య, సుమిత్రమ్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థమే లక్ష్యంగా సమాజసేవే హితంగా యువ నాయకుడు భూమిరెడ్డి సూర్య

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:**స్థానిక పట్టణ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సుపరిచితమైన టీం సూర్య సభ్యులు, దీపావళి పర్వదినం పురస్కరించుకొని జమ్మలమడుగు రోడ్డులోని విద్యార్థి అనాధాశ్రమంలో అక్కడి చిన్నపిల్లలకు సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీం సూర్య, స్థానిక యువ నాయకులు భూమిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, నిస్వార్థమే లక్ష్యంగా, సమాజసేవ హితంగా తన వంతు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో నిమగ్నమై పేద ప్రజలకు వీలైనంత సేవ చేయాలనే సంకల్పం దృఢనిశ్చయంతో తాను టీం సూర్య అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సూర్య సభ్యులు

